ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం 09 సెప్టెంబర్ 2026


## ఇగ.. ట్రాన్స్‌జెండర్లు జబర్దస్తీ వసూళ్లు చేస్తే ఖతం.. రంగంల దిగిన డీజీపీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 9:**




శుభకార్యాలు, షాపుల దగ్గర కొంతమంది ట్రాన్స్‌జెండర్లు చేస్తున్న బలవంతపు దందాపై పోలీస్ సీన్ ఫుల్ గరమ్ అయింది.. పబ్లిక్ నుండి లొల్లి పెరిగిపోవడంతో, స్పాట్‌లోనే యాక్షన్ తీసుకుని బాధితులకు అండగా నిలిచిన దుండిగల్ పోలీసులను హెడ్ ఆఫీసర్లు "సభాష్" అని మెచ్చుకున్నారు. "ఎవ్వడైనా బెదిరించి పైసలు గుంజితే భయపడకుండా 'డయల్ 112' కి కాల్ కొట్టురి" అని ఆఫీసర్లు పబ్లిక్‌కి బిందాస్ భరోసా ఇచ్చింస్రు. తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సార్ లొల్లి చేసేటోళ్లకు గట్టి వార్నింగ్ ఇస్తూ.. "కాల్ రాగానే స్పాట్‌కి పోవాలె, చట్టాన్ని చేతిలోకి తీసుకుని వేధిస్తే సీన్ సితారే చేస్తాం" అని పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి ఖతర్నాక్ ఆర్డర్స్ వేసిండు!



తెలంగాణ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. పీఆర్‌సీ రిపోర్ట్ కోసం సీఎస్ సాబ్ ఫుల్ స్పీడ్!

2 లో



**కేటీఆర్ మార్క్**

ఫైరింగ్..రాజ్‌భవన్‌ల మస్త్ సీన్, కాంగ్రెస్ దందాపై ఫుల్ ఆగ్రహం!

2 లో



ఢిల్లీల మోదీ-పుతిన్ మాస్ మీటింగ్.. డిఫెన్స్ డీల్స్‌తో సీన్ ఫుల్ చేంజ్!

2 లో



**ఏఐ రేస్.. మనుషుల ప్రాణాలతో చెలగాటమేనా?!**

3 లో




# భక్తులకు బొజ్జగణపయ్య... కిర్రాక్ కండిషన్!

- డీజే పెడితే నేను అస్సలు రాను..
- సౌండ్ పోల్యూషన్ అస్సలు పడతలేదు
- నా కాడ తాగి తందనాలాడితే నడవయ్
- మండపంలో పత్తా లాడితే పారిపోతా...
- సౌండ్ తగ్గించు..నీ భక్తి పెంచు!
- లొల్లి బంద్ చేస్తిరా...నేను ల్యాండ్ అవుతా!
- అమాయకపు జనాన్ని సేవ్ చేస్తా!
- అంబర్‌పేట పోరగాళ్లకు బొజ్జ గణపయ్య స్ట్రాంగ్ వార్నింగ్..
- భక్తి యాడ ఉంటే ఆడనే కొలువుంటా!
- కైలాసం నుంచి గణపయ్య స్ట్రాంగ్ మెసేజ్.!
- మూషిక వాహనం సర్వీసింగ్ పూర్తి..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 9: ఈ నెల 14న వినాయక చవితి వస్తుందని భూలోకంలో జనాలంతా హడావుడి స్టార్ట్ చేశారు. మన అంబర్‌పేట పోరగాళ్లు అయితే ఇప్పటికే చందాల దందా ముగించి, భారీ సెట్టింగులు, చెవులు పగిలే డీజేలకు ఆర్డర్లు ఇచ్చేస్తున్నారు. సరిగ్గా ఇక్కడే మన బొజ్జ గణపయ్య ఎంట్రీ ఇచ్చి మైండ్ బ్లాకింగ్ కండిషన్లు పెట్టిండు..తన మూషిక వాహనానికి ఐల్ ఛేంజ్, గ్రీసింగ్ చేయించి డిక్కీలో లడ్డూలు సర్దుకుంటూ కైలాసం నుండి అంబర్‌పేట భక్తులకు ఒక కిర్రాక్ మెసేజ్ వదిలిండు.**

**డీజే పెడితే దండంరా నాయినా...నా చెవులు పోయేలా ఉన్నాయ్!**

నా పండుగ పేరు చెప్పి గల్లి గల్లీల డీజేలు పెట్టి దంచేస్తున్నారు. ముసలోళ్లు, చిన్న పిల్లలు గుండె చేతుల్లో పట్టుకుని భయపడుతున్నారు. నాకేమో సౌండ్ పొల్యూషన్ అస్సలు పడతలేదు. మీరు పక్కోళ్ల చెవులు పగలగొడితే, అది భక్తి ఎట్లా అయితదిరా ఆకతాయిలారా..?.. సౌండ్ తగ్గించి, భక్తి పెంచితేనే మీ మండపం వైపు కన్నెత్తి చూస్తా, లేకపోతే కైలాసానికి రిటర్న్ టికెట్ బుక్ చేసుకుంటా అని సూటిగా చెప్పేసిండు.

**తాగి తందనాలు ఆడొద్దు.. పత్తాల బ్లఫ్ఫింగ్ బంద్ చెయ్యి!**

మండపాల కాడ రాత్రి కాగానే కొందరు చూపిస్తున్న 'కళాపోషణ' మీద స్వామివారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."నా కాడనే పీకలదాకా తాగి తందనాలడితే నడవదురా నరుడా అంటున్నడు.
.రాత్రంతా జాగారం పేరు చెప్పి పత్తాలాడితే పారిపోతా. పవిత్రమైన మండపాన్ని క్లబ్బు, పబ్బు లెక్క మారిస్తే చూస్తూ ఊరుకోను. లైటింగులు, భారీ సెట్టింగులు, కోట్ల రూపాయల ఖర్చులు నాకు వద్దే వద్దు. నిష్ఠగా కొలిచే ఒక చిన్న మండపం, ప్రశాంతంగా దండం పెట్టుకునే మంచి మనసు చాలు. పక్కవాళ్లకు ఇబ్బంది కలగకుండా పూజ చేస్తేనే మీ ఇండ్లలో ఐశ్వర్యం కురిపిస్తా అని బొజ్జగణపయ్య ఆజ్ఞాపించిండు.

**లొల్లి వద్దు.. మనసు నిండా భక్తి ముద్దు!**

అంబర్‌పేట భక్తులారా.. విన్నారుగా మన గణపయ్య చెప్పిన ముచ్చట..ఈసారి ఆర్భాటాలు తగ్గించి, లొల్లి బంద్ చేసి, పర్యావరణానికి హాని కలగని మట్టి గణపతులను పెట్టి ప్రశాంతంగా పూజలు చేద్దాం. మన బొజ్జ గణపయ్య ఆశీస్సులు నిండుగా పొందుదాం..!



## సెప్టెంబర్ 17 సర్కారీ జష్న్ కావాలె.. తహసిల్దార్ కు బీజేపీ లెటర్ ధమాకా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 9:**

అంబర్‌పేట తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ కు బీజెపి లీడర్లు కిర్రాక్ వినతి పత్రం ఇచ్చింద్రు.. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సర్కారే ఆఫీషియల్‌గా జరిపించాలె, నాటకాలు నడవవు అని ఫుల్ గర్ అయ్యింద్రు. ఈ సీన్‌లో మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్, ఓబిసి మోర్చా ప్రెసిడెంట్ జి. ఆనంద్ గౌడ్, ఏడెల్లి అజయ్ కుమార్, కన్నే రమేష్ యాదవ్, మోత్కుల శ్యామ్ రాజ్, సి. కృష్ణ గౌడ్, మూల రవీందర్ గౌడ్‌లతో పాటు ఎక్స్ కార్పొరేటర్లు కన్నె ఉమారాణి, అడప చంద్రమౌళి, వనం రమేష్, కేసరి నర్సింగ్ రావు యాదవ్, నర్సింగ్ రావు మాస్ ఎంట్రీ ఇచ్చింద్రు.

## లైన్లలో పబ్లిక్ పరేషాన్..

### వాటర్ ఇచ్చి కాపాడిన మల్లికార్జున్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 9**



:మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో రేషన్ స్మార్ట్ కార్డుల రచ్చ మామూలుగా లేదు. సివిల్ సప్లై వాళ్ల లొల్లితో పబ్లిక్ ఎటు పోవాలో తెల్వక ఫుల్ గందరగోళం అయింద్రు. తాగానికి చుక్క నీళ్లు కూడా లేకపోతే, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పినట్టు బీఆర్ఎస్ లీడర్ మల్లికార్జున్ యాదవ్ తన సొంత జేబుకెల్లి నీళ్లు తెప్పించి పబ్లిక్ దాహం తీర్చిండు. కార్యకర్తలే వాలంటీర్లుగా మారి టేబుల్స్ ఏందో చూపెట్టి జర హెల్ప్ చేసింద్రు. "సర్కార్ ప్లానింగ్ సున్నా, పబ్లిక్ కి పంచాయితీ తిప్పలు" అని మల్లికార్జున్ భాయ్ గరం అయ్యిండు. ఈ సీన్‌లో సీనియర్ లీడర్లు సురేష్ గౌడ్, చంద్రమోహన్, మొహమ్మద్ జఫర్, అజార్, మోసిన్ భాయ్, రఫీక్, యూసఫ్ బాబా, అమీర్, ఇబ్రహీం ఖాన్, హమ్మద్ అలీ, ఫయాజ్ అందరూ ఉండి పనులు నడిపించింద్రు.



## మూసీ పేరుతో కాంగ్రెస్ డ్రామా...రేపు ఏదులాబాద్ బట్టె శంకర్ ధర్నా ధమాకా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 9**

:మూసీని క్లీన్ చేస్తామంటూ కాంగ్రెస్ సర్కార్ రూ7,345 కోట్ల పంచాయితీ పెట్టింది. హిమాయత్ సాగర్, గండిపేట పక్కన పార్కులు కడ్తామని చెప్పి 2,000 ఇళ్లను తోసేసి, గరీబోళ్లను రోడ్డున పడేసేందుకు నోటీసులు ఇచ్చింద్రు. కాలుష్యం ఆపే ప్లాన్ సున్నా.. అంతా కాంక్రీట్ మాయా.. దీనిపై ఏదులాబాద్ బట్టె శంకర్ భాయ్ లీడర్‌షిప్‌లో మూసీ పరిరక్షణ సమితి ఫుల్ గరం అయ్యింది. రేపు 10న ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో 'మూసీ జన ఆందోళన' మాస్ ధర్నాకు కాల్ ఇచ్చింద్రు. ఈ సీన్‌లో బట్టె శంకర్‌తో పాటు ఎం.బాలయ్య, దిండు బాలరాజు, చిలువేరు ఐలయ్య, పులమోని బస్వయ్య, గుండ లింగయ్యలు జూలూరు, రుద్రవెల్లి, రావులపెల్లి, కప్పరాయపల్లి, పీలాయిపల్లి, బ్రాహ్మణపల్లి, పెద్దగూడెం, అనంతారం, ఎంకిర్యాల, అలీనగర్ గ్రామాల పబ్లిక్‌ను రమ్మని పిలుపునిచ్చింద్రు..



## వై జంక్షన్‌లో హోటళ్ కాడ లొల్లి.. మాజీ కార్పొరేటర్ వార్నింగ్ !

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 9**

:హిమాయత్ నగర్ వై జంక్షన్‌లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో అయి పబ్లిక్ రాకపోకలకు ఫుల్ ఇబ్బంది అవుతుందని లోకల్ జనాలు చెప్పింద్రు. సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ స్పాట్‌ను చెక్ చేసింద్రు. అక్కడున్న హోటళ్ల వాళ్లు చెత్తాచెదారం డ్రైనేజీలో వేసి పంచాయితీ పెడుతున్నారని తేలిపోయింది. వెంటనే హోటల్ యజమానులను పిలిపించి, "డ్రైనేజీ లొల్లి వెంటనే సరి చేస్కోరి, నఖ్రాలు చేస్తే ఆఫీసర్లకు చెప్పి కఠిన చర్యలు తీసుకుంటాం" అని వార్నింగ్ ఇచ్చింద్రు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, పాషా, జగదీష్ తదితరులు పాల్గొని సీన్ క్లియర్ చేసింద్రు!

## స్పీకర్‌పై అటాక్ వెనుక ఎర్రవల్లి కుట్ర.. అసెంబ్లీలో సీఎం రేవంత్ ఫైర్ !

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 9:**



అసెంబ్లీలో పబ్లిక్ ఇష్యూస్ బయటపడ్తే తమ గుట్టు రట్టవుతుందని కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పెద్ద కుట్ర పన్నింద్రని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో గరమ్ అయ్యిండు. బీఆర్ఎస్ లీడర్లను ఉన్మాదులుగా మార్చి ఉసిగొలిపారని, స్పీకర్ స్థానాన్ని, తల్లిని అవమానించడం పార్లమెంట్, ముంబయి, పుల్వామా అటాక్స్ కంటే తక్కువేం కాదని మండిపడ్డాడు."తప్పు తెలుసుకుని క్షమాపణలు చెప్తారనుకుంటే, ఫామ్‌హౌస్‌లో దప్పు కొడుతున్నారు. అక్కడ మళ్లీ శుద్ధీకరణ చేశారంట.. ఇది దురదృష్టకరం" అని సీరియస్ అయ్యిండు. ఈ అటాక్‌పై ఎంక్వైరీ కోసం ఐపీఎస్ ఆఫీసర్ విజయ్ కుమార్‌ను ఎంక్వైరీ ఆఫీసర్‌గా పెట్టామని, వెనకుండి స్కెచ్ వేసినోళ్ల సీన్ సితారే చేస్తామని చెప్పిండు. "ఒక్క ఫ్యామిలీ చేసిన చిల్లర పనులను సొసైటీ మొత్తానికి రుద్దకండి, ఆ కేసీఆర్ ఖాందాన్‌ను సమాజం నుండి బహిష్కరించాలి" అని సీఎం కిర్రాక్ కామెంట్స్ చేసిండు.

## సభలో లేనోళ్లకు సస్పెన్షనా.. ఏలేటి సీరియస్.. భట్టి కౌంటర్ !

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 9:**

అసెంబ్లీలో బిజెపి ఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాటలతో రచ్చ రచ్చ అయింది. "సభలో లేనోళ్లను సస్పెండ్ చేయడం ఏంది భాయ్.. సర్కార్ దగ్గర కొత్త రూల్ బుక్ ఉందా? లేక సీఎం రేవంత్ రెడ్డి సొంత రూల్స్ నడుస్తున్నాయా?" అని గరమ్ అయ్యిండు. గావులల్ల 7 గంటల కరెంట్ కూడా ఇయ్యట్లేదని, 22రూ మీద క్లారిటీ ఇచ్చేదాకా తమ ఆందోళన ఆగదని తెగేసి చెప్పిండు. ఈ వ్యాఖ్యలపై మినిస్టర్లు, కాంగ్రెస్ నాయకులు ఫుల్ ఫైర్ అయ్యింద్రు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎంట్రీ ఇచ్చి.. "సభా స్థానానికి గౌరవం ఇవ్వాలె, ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే నడవదు, సభ ఔన్నత్యాన్ని కాపాడటం మన అందరి బాధ్యత" అని గట్టిగా కౌంటర్ ఇచ్చిండు





## అమెరికా-ఇరాన్ లడాయి.. షేర్ మార్కెట్లో మస్త్ తబాహి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9:**

అక్కడ అమెరికా-ఇరాన్ లఫడాతో క్రూడ్ ఆయిల్ రేటు 100 డాలర్ల మార్కు దాటింది, ఇక్కడ మన దేసీ స్టాక్ మార్కెట్ దిమాగ్ ఖరాబ్ అయి భయంకర్ నష్టాల్లో ముగిసింది! వరుసగా మూడో రోజు ఐటీ షేర్లు మస్త్ కట్ అయిపోయినయ్. సెన్సెక్స్ ఏకంగా 813 పాయింట్లు ఖతామ్ అయి 74,764 దగ్గర ఆగితే, నిఫ్టీ 203 పాయింట్లు డౌన్ అయి 23,431 కి పడిపోయింది. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ కంపెనీల బ్యాండ్ బాజా భజన్ అయిపోయింది..మన దేశం భారీగా ఆయిల్ ఇంపోర్ట్ చేసుకుంటది కాబట్టి, రేట్లు పెరిగితే ద్రవ్యోల్బణం మస్త్ షురూ అవుతదని ఇన్వెస్టర్లకు ఫుల్ టెన్షన్ పట్టుకుంది. వెస్ట్ ఆసియాలో సీన్ క్లియర్ అయ్యేదాకా ఈ ఉడుదుడుకుల హంగామా కంటిన్యూ అవుతదని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్రు..



## తెలంగాణ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. పీఆర్సీ రిపోర్ట్ కోసం సీఎస్ సాబ్ ఫుల్ స్పీడ్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 9:**

ఉద్యోగ సంఘాలు రోడ్లెక్కి దర్నా చేసేలా సీన్ మారడంతో మన సర్కార్ దిమాగ్ వాడి మస్త్ అలర్ట్ అయింది.. బకాయి డీఏలు, కొత్త ఫిట్‌మెంట్ కోసం ఎంప్లాయిస్ ప్రెషర్ పెంచేసరికి, 2వ పీఆర్సీ ఛైర్మన్ శివశంకర్ సాబ్‌కు సీఎస్ మేడమ్ కడక్ లెటర్ రాసిన్రు."గడువు ఖతం అవుతోంది భాయ్, ఆ రిపోర్ట్ ఏదో జల్దీ ఫినిష్ చేసి సర్కార్ చేతికి ఇయ్యి అని కబురు పంపిన్రు. ఈ కమిషన్ రిపోర్ట్ చేతికి రాగానే ఫిట్‌మెంట్ ఎంతియ్యాలి, జీతాలు ఎంత పెంచాలనే దానిపై సర్కార్ ఫైనల్ సీన్ సెట్ చేయనుంది. దీంతో ఉద్యోగస్తుల దిల్లులో మళ్లీ నయా ఆశలు షురూ అయినయ్..

## కేసీఆర్ భద్రతపై బీఆర్ఎస్ నాటకాలు..

### పిండ ప్రదానాలు చేయడంపై మహేశ్ గౌడ్ ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 9:**



కేసిఆర్ సాబ్‌కు ఏమైనా కావాలని కాంగ్రెస్ సర్కార్ ఎప్పుడైనా అనుకుంటదా భాయ్ అని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గరం అయిండు. "గతంలో ఆయన దవాఖానలో పడ్డప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే గ్రీన్ ఛానెల్ పెట్టి మరీ ట్రీట్మెంట్ ఇప్పించిండు, రెస్పెక్ట్ ఇస్తుండు అని చెప్పారు. అయినా సిరిసిల్లల సీఎంకి పిండ ప్రదానాలు చేయడం, కేసీఆర్ ప్రాణాలకు ప్రమాదం ఉందంటూ డ్రామాలు ఆడడం ఏందిరా భాయ్ అని క్వశ్చన్ చేసిండు. సొంత ఫ్యామిలీ మెంబర్సే కేసీఆర్ చెడు కోరుకుంటున్నారని, క్షుద్ర పూజల వీడియోలు ఉన్నాయని బాంబు పేల్చిండు.. కేసీఆర్ త్వరగా కోలుకుని అసెంబ్లీకి రావాలని కోరుకుంటున్నట్లు చెప్తూనే, దళితులకు, బిసిలకు న్యాయం చేయడానికి సర్కార్ పక్కా కట్టుబడి ఉందని క్లారిటీ ఇచ్చిండు.



## కేటీఆర్ మార్క్ ఫైరింగ్..రాజ్‌భవన్‌ల మస్త్ సీన్, కాంగ్రెస్ దందాపై ఫుల్ ఆగ్రహం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 9:**

సర్కార్ దెబ్బకి రాష్ట్రంలో శాంతిభద్రతలు ఫుల్ పరేషాన్ అయినయ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాస్ టీమ్ రాజ్‌భవన్‌కి పోయి గవర్నర్‌కి పక్కా ఎవిడెన్స్ ఇచ్చిండ్రు.. "100 రోజులల్ల హామీలు ఇస్తామని నమ్మబలికి, 1,000 రోజులు గడిచినా 420 వాగ్దానాలను గాలికి వదిలేసిన్రు భాయ్" అని మీడియా ముందుకు వచ్చి కేటీఆర్ ఫుల్ గరం అయిండు..నల్ల చొక్కాలు వేసుకొని అసెంబ్లీకి వెళ్తే మన పోలీసులు దౌర్జన్యం చేసి, సబితక్క లాంటి మహిళా ఎమ్మెల్యేని కట్ చేసి అవమానించారని మండిపడిండు. "సిపి ఆఫీస్‌ల ఫిర్యాదు చేసినా కేస్ బుక్ చేయలే, తిరిగి మనోళ్ల పైనే అక్రమ కేసులు బనాయించిన్రు" అని ఫైర్ అయిండు. రైతుబంధు లేదు, యూరియా దొరకట్లేదు, రైతుల దిల్ ఖరాబ్ చేస్తున్న ఈ సర్కార్ పై గవర్నర్ వెంటనే బాప్ లెవల్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేసిండు..

## బంగ్లాదేశ్‌ల సీన్ ఘోరం: మైనారిటీల ఇంట్లో దోపిడీల పేరిట కిర్రాక్ దాడులు!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9:**

బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రత పైసాకి పనికిరాకుండా పోయింది భాయ్, వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులను దారుణంగా ఖతామ్ చేసిన్రు.. నౌగావ్‌లో అలీఫ్ చంద్ర దత్తా అనే స్వర్ణకారుడిపై కొందరు లఫంగీలు దాడి చేసి, కత్తితో పొడిచి రూ.7 లక్షల టాకాలతో పాటు బంగారం ఎత్తుకెళ్లారు. ఆస్పత్రిల ట్రీట్మెంట్ పొందుతూ దత్తా ప్రాణాలు వదిలిండు. అటు కాక్స్‌బజార్‌లో రాణి సుశీల్ అనే మహిళ ఇంట్లో వంట చేస్తుంటే, చోరీ కోసం వచ్చినోడు ఆమెను పొడిచి చంపేసిండు. మొన్నటికి మొన్న రంగ్‌పూర్‌లో రిటైర్డ్ టీచర్ గణపతి చక్రవర్తి ఫ్యామిలీని ఖతామ్ చేసిన సీన్ మరిచిపోకముందే ఈ రెండు హత్యలు జరగడంతో అక్కడి మైనారిటీల దిల్లులు టెన్షన్‌తో షేక్ అవుతున్నయ్..

## భార్య సమ్మతి లేకుండా లైంగిక చర్య..

### మారిటల్ రేప్ మినహాయింపుపై సుప్రీంకోర్టు కీలక విచారణ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9:**

వివాహ బంధంలో భార్య సమ్మతి లేకుండా భర్త లైంగిక సంబంధం పెట్టుకుంటే దాన్ని 'అత్యాచారం'గా పరిగణించాలా.. ఐపీసీ లేదా బిఎన్ఎస్ చట్టాల్లో భర్తలకు ఉన్న మినహాయింపు రాజ్యాంగబద్ధమేనా అనే కీలక అంశంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ మోహనతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై వాదనలు పరిశీలిస్తోంది. మారిటల్ రేప్‌ను నేరంగా ప్రకటించాలన్న పిటిషన్లను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. "మారిటల్ రేప్‌ను నేరంగా మార్చాలా వద్దా అనేది పార్లమెంట్, కార్యనిర్వాహక వ్యవస్థ పరిధిలోని అంశం. సడెన్‌గా



ఈ మినహాయింపును తొలగిస్తే వివాహ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది" అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టులో వాదించారు. మరోవైపు ధర్మాసనం స్పందిస్తూ.. మహిళల భద్రత అత్యంత ముఖ్యమైనదని, అయితే చట్టంలో స్పష్టమైన మినహాయింపు ఉన్నప్పుడు కోర్టులు దాన్ని ఏ మేరకు సవరించగలవు అనే రాజ్యాంశ అంశాన్ని తాము పరిశీలిస్తామని తెలిపింది. భౌతిక దాడి లేదా తీవ్ర గాయాలు చేసినప్పుడు ఇప్పటికే ఉన్న ఇతర క్రిమినల్ చట్టాల కింద భర్తలపై కేసులు పెట్టవచ్చని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తదుపరి విస్తృత వాదనల కోసం కోర్టు త్వరలోనే తేదీని ఖరారు చేయనుంది.

## అసెంబ్లీల రేవంత్ నియంతృత్వం: హరీశ్ రావు మాస్ ఫైర్ !

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 9**



: మాపై సస్పెన్షన్ వేటు వేయడం అంటే బీఆర్ఎస్ మీద పగ తీర్చుకోవడం కాదు భాయ్, తెలంగాణ ప్రజల నోళ్లు నొక్కేయడమే అని మాజీ మంత్రి హరీశ్ రావు రేవంత్ సర్కార్‌పై ఫుల్ గరం అయిండు.. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన అటాక్స్, ప్రజా సమస్యలపై అసెంబ్లీల గొంతు ఎత్తితే ఓర్వలేక కక్షపూరితంగా సస్పెండ్ చేసిన్రని మీడియా పాయింట్‌లో మండిపడిండు."మా సమస్యలు క్వశ్చన్ చేయండి అని పబ్లిక్ అడుగుతుంటే, రేవంత్ రెడ్డి మార్షల్స్‌తో మమ్మల్ని బయటకు తోసేస్తుండు" అని హెచ్చరించిండు. కవర్ చేసుకోలేక ఫుల్ భయంతోనే ప్రతిపక్షాల వాయిస్ సైలెంట్ చేసే కుట్ర చేస్తున్నారని నిప్పులు చెరిగిన్రూ. నియంతృత్వం ఎక్కువైతే పబ్లిక్ తిరుగుబాటు బాప్ లెవల్‌ల ఉంటదని, రేవంత్ గుర్తుంచుకోవాలని వార్నింగ్ ఇచ్చిండు..

## కాప్రా-కీసరలో క్రీడల సెలక్షన్ల రచ్చ...

### ఖోఖోల ఓఎస్ఎంవీ పిల్లల కిర్రాక్ పర్ఫార్మెన్స్!



**ఇయ్యాల్టి న్యూస్, మేడ్చల్, సెప్టెంబర్ 9:**

మేడ్చల్ జిల్లా కాప్రా-కీసర జోన్‌ల 70వ ఎస్‌జీఎఫ్‌ఐ జోనల్ స్పోర్ట్స్ హంగామా మస్త్ జోష్ మీద నడుస్తోంది.. బుధవారం బండ్లగూడ ఆర్మీ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ఖోఖో అండర్-14 సెలక్షన్స్‌ల పలు పాఠశాలల పిల్లలతో పాటు రాంపల్లి ఓం శ్రీ మహంకాళీ విద్యాలయ స్కూల్ స్టూడెంట్స్ తమ టాలెంట్ చూపెట్టి పక్కాగా సెలెక్ట్ అయిన్రు. రేపు సెప్టెంబర్ 10న అండర్--14 బాలుర క్రికెట్, 11న అండర్--17 క్రికెట్ సెలెక్షన్స్ జరగనున్నాయి. కాప్రా-కీసర పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ స్కూళ్ల పిల్లలంతా వచ్చి తమ కిర్రాక్ దామాషా చూపించాలని జోనల్ సెక్రటరీ మనోహర్ పిలుపునిచ్చిండు. ఈ ప్రోగ్రామ్‌ల ఓఎస్ఎంవీ కరస్పాండెంట్ బొమ్మిడి ప్రమోద్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎదుగని శ్రీలత పాల్గొని స్టూడెంట్స్‌కు ఫుల్ బూస్ట్ ఇచ్చిన్రు.



## కెనడా వర్సెస్ ట్రంప్.. ట్రేడ్ వార్ ఫుల్ పరేషాన్, 5 కడక్ ఆర్డర్లు అవుట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9:**

కెనడా మన అమెరికా గూడ్స్‌పై రిటాలియేటరీ టారిఫ్‌లతో దెబ్బ కొట్టేసరికి ట్రంప్ బాస్ దిమాగ్ ఖరాబ్ అయి ఐదు ఊరమాస్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేసిండు. "మీరు మా బిజినెస్‌లకు ఫుల్ ఈక్వల్ సీన్ ఇచ్చేదాకా వదిలేది లేదు అని కెనడియన్ ఆటోమొబైల్స్, పార్ట్స్, దారూ (మద్యం), మిల్క్ ప్రొడక్ట్స్‌పై బ్యాన్లతో విరుచుకుపడ్డాడు. పెద్ద పెద్ద అమెరికా గవర్నమెంట్ కాంట్రాక్టుల నుంచి కెనడా ప్రొడక్ట్స్‌ని డైరెక్ట్‌గా పక్కన పెట్టాలని జీఎస్ఏ కు ఆదేశాలు వెళ్లినయ్. కెనడా ప్రావిన్సులు అమెరికా వైన్, బీర్లపై ఆంక్షలు పెట్టాయని డెయిరీ, లిక్కర్, వెహికల్ దిగుమతులను బ్లాక్ చేస్తూ ఆర్డర్ల మీద ఆర్డర్లు సైన్ చేసిండు. మొత్తానికి ఈ రెండు కంట్రీస్ మధ్యా ట్రేడ్ వార్ కిర్రాక్ టెన్షన్ క్రియేట్ చేస్తోంది..

## ఢిల్లీల మోదీ-పుతిన్ మాస్ మీటింగ్.. డిఫెన్స్ డీల్స్‌తో సీన్ ఫుల్ చేంజ్!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9:**



ఢిల్లీల జరగబోయే బ్రిక్స్ సమ్మిట్ వేదికగా ఈ నెల 11న పీఎం మోదీ, రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ భేటీ కాబోతుండటంతో వరల్డ్ కంట్రీస్ దిమాగ్ ఖరాబ్ అవుతోంది.. రష్యా ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ చెప్పిన దాని ప్రకారం.. ఈసారి కేవలం మాటలు కావు, రక్షణ రంగంలో బాప్ లెవల్ చర్చలు జరగనున్నాయి. ముఖ్యంగా ఎస్-400 డెలివరీలు, రష్యా కిర్రాక్ 5త్ జనరేషన్ సుఖోయ్-57 ఫైటర్ జెట్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, ఇంకోపక్క మన మార్కా బ్రహ్మోస్ క్షిపణి అప్‌గ్రేడేషన్‌పై ఫైనల్ టాక్స్ నడువనున్నాయి. ఒప్పందం ప్రకారం బాకీ ఉన్న ఎస్-400 సిస్టమ్స్‌ను 2026 చివరికల్లా రష్యా పక్కాగా హ్యాండోవర్ చేయనుంది. ఈ డీల్స్ గనుక సెట్ అయితే ఆసియా ఖండంలో భారత్ డిఫెన్స్ పవర్ సీన్ వేరే లెవల్‌కి చేరడం ఖాయం..

## రాహుల్ గాంధీ ఫ్లైట్‌కి తప్పిన ప్రమాదం.. లక్నోల ల్యాండింగ్ రచ్చ, మస్త్ భయపడ్డ జనాలు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9:**



లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కొద్దిలో పెద్ద ప్రమాదం తప్పింది భాయ్.. ఢిల్లీ నుండి లక్నో వచ్చిన ఎయిర్ ఇండియా (ఏఐ-1717) విమానం ల్యాండ్ అయ్యే టైమ్‌కి భయంకర్ గాలులు కొట్టడంతో పైలట్ సాబ్ ల్యాండింగ్ కాన్సిల్ చేసి ఫ్లైట్‌ని మళ్లీ గాల్లోకి లేపిండు. ప్యాసింజర్ల దిల్లులు షేక్ అయినయ్ కానీ, పైలట్ దిమాక్ వాడి 10 నిమిషాల తర్వాత కరెక్ట్‌గా సేఫ్‌గా దింపిండు. ఇది నార్మల్ సేఫ్టీ ప్రోటోకాల్ అని అధికారులు చెప్పిన్రు. ల్యాండ్ అవ్వగానే రాహుల్ భయ్యా తన నియోజకవర్గం రాయ్‌బరేలీకి వెళ్లి 'దిశా' మీటింగ్‌లో పాల్గొని, వరద ప్రభావిత ప్రాంతాలను చెక్ చేసే పనుల్లో బిజీ అయిపోయిండు..



## అసెంబ్లీల సస్పెన్షన్స్ రచ్చ..స్పీకర్ ఛాంబర్ దగ్గర మార్షల్స్ అడ్డగింత, మస్త్ టెన్షన్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 9**

:సభా హుందాతనం ఖతామ్ చేసిన్రని, అధికారుల డ్యూటీకి అడ్డం పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సెషన్ ముగిసే వరకు సస్పెండ్ చేస్తూ సర్కార్ షాక్ ఇచ్చింది.. హరీశ్‌రావు, సబితక్క, తలసానితో సహా లీడర్లందరిపై ఈ వేటు పడింది. ఈ న్యూస్ రాగానే బయట ఉన్న కేటీఆర్ బాస్ స్పాట్‌కి చేరుకోగా, ఎమ్మెల్యేలంతా మేటర్ మాట్లాడేందుకు స్పీకర్ ఛాంబర్ వైపు కదిలిన్రు.
కానీ అసెంబ్లీ మార్షల్స్ దారిలోనే అడ్డుకోవడంతో దిల్లులు రగిలిపోయి సీన్ ఫుల్ గరం అయింది! ఛాంబర్ ముందే బిఆర్ఎస్ లీడర్లు బైఠాయించి ఆందోళన చేయడంతో అసెంబ్లీ కాంపౌండ్‌ల గందరగోళం, టెన్షన్ వేరే లెవల్‌కి చేరింది..

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాలి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# బిగ్ బాస్‌లో ఫస్ట్ డేనే దుమ్మురేపిన ఓటింగ్!
## రోహిత్ టాప్.. సృష్టి, సుధీర్ డేంజర్ జోన్‌లోకి!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 9**

బిగ్ బాస్ సీజన్ 10 షురూ అయ్యి రెండు రోజులు కూడా కాలేదు.. అప్పుడే హౌస్‌లో గొడవలు, గ్రూపులు, లవ్ ట్రాకులు ఫుల్ వైరల్ అవుతున్నయ్. 16 మంది కంటెస్టెంట్లను ఏకంగా నామినేషన్స్‌లోకి నెట్టడంతో అసలు మజా మొదలైంది. తొలివారం ఓటింగ్‌లో బయట ఫాలోయింగ్ హవానే కనిపిస్తోంది. అగ్నిపరీక్ష ఫేమ్ రోహిత్ నాయుడు 20 శాతంతో టాప్‌లో దూసుకుపోతుండగా.. ముఖేష్ గౌడ 18 శాతంతో గట్టి పోటీ ఇస్తున్నడు. రాంప్రసాద్ 10 శాతంతో థర్డ్ ప్లేస్‌లో ఉన్నడు. ఇక కామనర్ అమన్ మసూద్ 8 శాతం, త్రిగుణ్--కృష్ణుడు 7 శాతం, ఝాన్సీ--దేబ్జానీ 6 శాతంతో కొనసాగుతున్నరు. జబర్దస్త్ నరేష్, వర్షిణికి 5 శాతం. టెంపర్ వంశీకి 4 శాతం, చరణ్, శాలిని, చైత్ర రాయ్‌లకు 2 శాతం చొప్పున ఓట్లు వచ్చాయి. సృష్టి, సుధీర్ రెడ్డి చెరో 1 శాతంతో లాస్ట్‌లో ఉండటంతో డేంజర్ బెల్స్ మోగుతున్నయ్. అయితే టాస్కులు, హౌస్ గొడవలతో లెక్కలు తారుమారయ్యే ఛాన్స్ ఉంది.








# సముద్రం ఒడ్డున.. నికితా శర్మ గ్లామర్ రచ్చ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 9:**

సముద్రం ఒడ్డున నికితా శర్మ ఇచ్చిన గ్లామర్ పోజ్ ఇప్పుడు నెట్టింట ఫుల్ వైరల్ అవుతోంది. నీలి-ఆకుపచ్చ సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో, కాలంతో రంగు మారిన చెట్టు కాండానికి ఆనుకుని అమ్మడు స్టైలిష్‌గా ఫోజ్ ఇచ్చింది. బ్రౌన్ టాప్, పింక్ ప్యాంట్స్ కాంబినేషన్‌లో నికితా లుక్ అదిరిపోయిందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సముద్రపు అందాలు, నికితా స్టైల్ కలిసి ఫోటోకు మరింత జోష్ తెచ్చినయ్.

# 'ఎపిక్'పై ట్రోలింగ్.. నాగవంశీ గరం గరం కౌంటర్!
## ముద్దు సీన్లు చూసి మూవీకి 'ఏ' ముద్ర వేయొద్దంటున్న నిర్మాత!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 9**




:ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన 'ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్' సెప్టెంబర్ 11న థియేటర్లలో సందడి చేయనుంది. ఆదిత్య హాసన్ డైరెక్షన్‌లో నాగవంశీ నిర్మించిన ఈ సినిమాకు సెన్సార్ 'ఏ' సర్టిఫికెట్ ఇవ్వడంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ షురూ అయింది. ట్రైలర్‌లో రొమాంటిక్ సీన్లు, కిస్సింగ్ సీన్లు ఎక్కువగా ఉన్నాయంటూ నెటిజన్లు నెగెటివిటీ పెంచుతున్నారు. దీనిపై నాగవంశీ గరం అయ్యారు. ట్రైలర్‌లో కొన్ని సీన్లు చూసి సినిమాను అడల్ట్ మూవీగా ముద్ర వేయడం సరికాదన్నారు. మూవీ చూడకుండానే వదంతులు నమ్మొద్దని చెప్పారు. ఇది కేవలం రొమాన్స్ కథ కాదని, నేటి యూత్ ఆలోచనలు, ఎమోషన్స్‌ను చూపించే లవ్ స్టోరీ అని క్లారిటీ ఇచ్చారు.



# సంజీదా లుక్‌కు ఫిదా.. కూల్‌గా అదరగొట్టిన బ్యూటీ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 9:**

అవుట్‌డోర్‌లో సంజీదా షేక్ ఇచ్చిన క్యూట్ పోజ్ ఇప్పుడు నెట్టింట ఆకట్టుకుంటోంది. పొడవాటి నల్లటి జుట్టు ముందుకు జారుతుండగా, చెక్క స్తంభానికి సరదాగా ఆనుకుని చిరునవ్వులు చిందించింది. సింపుల్ లుక్‌లోనూ అమ్మడి అట్రాక్షన్ అదుర్స్ అంటూ నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రశాంతమైన నేచర్ బ్యాక్‌డ్రాప్‌లో సంజీదా నవ్వు ఫోటోకు మరింత నజాకత్ తెచ్చిందంటూ కామెంట్లు వస్తున్నాయి.



# బీచ్‌లో రాగిణి రచ్చ..
## నవ్వుతోనే హీట్ పెంచేసింది!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 9:**

సముద్రం ఒడ్డున రాగిణి ద్వివేది ఫుల్ జోష్‌లో కనిపించింది. ట్రాపికల్ బీచ్ బ్యాక్‌డ్రాప్‌లో తల వెనక్కి వాల్చి, గాలికి జుట్టు ఎగురుతుంటే ఫ్రీగా నవ్వుతూ అదరగొట్టింది. చెవి వెనుక తెల్లటి పువ్వు పెట్టుకుని ఇచ్చిన ఈ నేచురల్ పోజ్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. బీచ్ అందాలకు రాగిణి స్టైల్ తోడవ్వడంతో ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది.




# లవ్‌కు కొత్త ఫార్మెట్..
## 'ఎపిక్'లో ఇంత ముచ్చట ఉందా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 9:**

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన 'ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్' సెప్టెంబర్ 11న థియేటర్లలోకి రాబోతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత నాగవంశీ సినిమా ఫార్మెట్‌పై ఇంట్రెస్టింగ్ ముచ్చట్లు చెప్పారు. రెగ్యులర్ లవ్ స్టోరీల్లో ఉండే పేరెంట్స్ అడ్డంకులు, గొడవలు కాకుండా.. ప్రేమలో ఎమోషనల్‌గా ఒక్కటైన తర్వాత రిలేషన్‌లో ఏం జరుగుతుందనే అంశాన్ని మూవీ టచ్ చేస్తుందన్నారు. శారీరక సాన్నిహిత్యం తర్వాత జంట మధ్య జరిగే సంభాషణలు, వాణిజ్య సినిమాల్లో అరుదుగా చర్చించే రుతుస్రావం వంటి అంశాలనూ సినిమాలో చూపించామని తెలిపారు. 'ఎపిక్' ఒక కమర్షియల్ ప్రయోగమని నాగవంశీ చెప్పుకొచ్చారు.

# లోన్ యాప్ ముఠా పైశాచికం.. మైనర్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9**




:తెలుగు రాష్ట్రాల్లో ఆన్‌లైన్ లోన్ యాప్ ముఠాల ఆగడాలు హద్దులు దాటుతున్నయ్. బోడుప్పల్‌కు చెందిన ఓ మహిళ 'వర్ధాన్' యాప్‌లో రుణం తీసుకుని ఈఎంఐ చెల్లించలేకపోవడంతో నిర్వాహకులు ఫోన్ చేసి అసభ్యంగా వేధించారు. ఫోన్లు బ్లాక్ చేయడంతో మరింత బరితెగించిన ముఠా.. ఆమె డేటాను అక్రమంగా యాక్సెస్ చేసి, పదో తరగతి చదువుతున్న మైనర్ కూతురి ఫొటోలను అసభ్యంగా మార్ఫింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఫొటోలు బంధువులు, ఫ్రెండ్స్‌కు పంపిస్తామని, సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్‌కు దిగారు. దీంతో భయాందోళనకు గురైన బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు షురూ చేశారు.

# ఏఐ రేస్.. మనుషుల ప్రాణాలతో చెలగాటమేనా?!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9**



ఓపెన్‌ఏఐ, ఆంత్రోపిక్ వంటి టెక్ సంస్థల్లో పనిచేసిన జాకబ్ కాక్సన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఏఐ సూపర్ ఇంటెలిజెన్స్ కోసం టెక్ కంపెనీలు చేస్తున్న పరుగును చూసి ఉద్యోగానికి రాజీనామా చేసినట్టు తెలిపాడు. ఏఐ వ్యవస్థలు భవిష్యత్తులో ఏదైనా హ్యాక్ చేసే స్థాయికి చేరొచ్చని, ఈ రేసు మానవాళికి ప్రమాదకరంగా మారే ఛాన్స్ ఉందని హెచ్చరించాడు. లాభాలు, పోటీలో ముందుండాలనే ఆరాటంలో ప్రమాదాలను పట్టించుకోవడం లేదని ఆంత్రోపిక్‌పై ఆరోపణలు చేశాడు. ఏఐ స్వయంగా మెరుగుపడే స్థాయికి చేరితే ప్రపంచ వనరులపై దాని పట్టు పెరిగే ప్రమాదముందని ఎక్స్‌లో పోస్టు చేశాడు. ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ కావడంతో టెక్ దునియాలో గరం గరం చర్చ షురూ అయింది.



# బీహార్‌లో ఫుల్ సీన్ రివర్స్..
## చదువుకునే పిల్లలతోనే దాదాపు దారు సేల్స్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 9**

:బిహార్‌లా దారు పియా తో బంద్ అయిపోయింది, కానీ ఈ లేడీ సప్లయర్లు మాత్రం మస్త్ లాజిక్ వాడి కొత్త బిజినెస్ నడిపిస్తుర్రు.. మొన్న సమస్తిపూర్‌లో నేహా అక్క దొరికితే, ఇప్పుడు పట్నా కొత్వాలిల చదువుకునే రియా పట్టుబడింది.కరెక్ట్ ఇన్ఫర్మేషన్ రాగానే కొత్వాలి ఎఎస్పీ కృష్ణ మురారి ప్రసాద్ సార్ గలీల మస్త్ నిఘా పెట్టిండు. బైక్ మీద వెళ్తున్న రియా బ్యాగులు చెక్ చేస్తే, రూ.14,000 విలువైన ఫారిన్ సరుకు దొరికింది! "ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్నా, పైసల ఆశ చూపిస్తే ఫస్ట్ టైమ్ లక్ ట్రై చేసినా భాయ్" అని ప పిల్ల పోలీసులకు కన్ఫెస్ చేసింది. ఉత్తరప్రదేశ్ నుండి ట్రైన్ల సరుకు దింపి బయటపడే లోపే ఖేల్ ఖతమ్ అయింది..అంతకుముందు నేహా అక్క కూడా ఢిల్లీ నుండి ఏసి బోగీల సరుకు తెచ్చి పెద్ద పెద్ద డాక్టర్లకు అమ్ముతూ సీన్ సెట్ చేసింది. మొత్తానికి లేడీస్ నే పావులుగా వాడుతూ గ్యాంగ్స్ మస్త్ దాందా నడుపుతున్నాయి, పోలీసోళ్లు మాత్రం బాప్ లెవల్ దర్యాప్తు చేస్తున్నారు..

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396